# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 27 జులై, 2026 | పేజీలు :06


## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత




**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలంలోని బాదితులు వివిధప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు పోలీసులు ఆదివారం అప్పగించారు.మండల కేంద్రంలోని తుంగల శ్రీనివాస్,సూరారం గ్రామానికి చెందిన భూపెల్లి రవితేజ,బొమ్మాపూర్ గ్రామానికి చెందిన బి లక్ష్మా రెడ్డి వివిధ సందర్భాలలో తమ ఫోన్లను పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సాంకేతిక పరిజ్ఞానంచే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన కానిస్టేబుల్ అనంత్‌ను ఎస్ఐ సాంబమూర్తి అభినందించారు.అనంతరం ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ ఎవరైనా తమ ఫోన్లను పోగొట్టుకున్నా,దొంగిలించబడినా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి రికవరీ చేయడానికి అవకాశం ఉంటుందని తమ ఫోన్లను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అన్నారు.మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసి సంబంధిత బిల్లులు ఐఎంఇఐ నంబర్లు భద్రపరుచుకోవాలనిఅన్నారు.ప్రస్తుతం సమాజంలో సైబర్, ఆర్థిక నేరాలు పెరుగుతున్నందున మొబైల్ ఫోన్ల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనగామలో కరువు ఛాయలు



**సాధారణంలో 51 శాతం లోటు వర్షపాతం**
**ఐదు మండలాల్లో మరింత లోటు**
**ప్రత్యామ్నాయ పంటలే మేలంటున్న అధికారులు**

**ప్రజాపక్షం/జనగామ :** జనగామను కరువు కభలించనుందా..అవునని అంటున్నారు అధికారులు. సాధారణ వర్షాపాతంలో పోలిస్తే తీవ్ర లోటు జనగామలోనే ఉంది. జులై 26 నాటికి 296.8 మిల్లీ మీటర్ల సాధారణ వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా 144.9 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. జిల్లాలో 12 మండలాలు ఉండగా ఐదు మండలాల్లో వర్షాపాతం తీవ్ర లోటు ఉంది. అంటే వరి, పత్తి, చెరుకు, మొక్కజొన్న పంటలు దిగుబడి అయ్యే అవకాశాలు ఇక్కడ లేనేలేవు. జులై మాసంలో 167.5 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 54.9 మిల్లీ మీటర్ల వర్షాపాతం మాత్రమే నమోదైంది. పై విధంగా వర్షాపాతం లెక్కలు చూస్తే జనగామలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయనడంలో సందేహాలు లేవు.

### 7 మండలాల్లో లోటు 5 మండలాలో తీవ్ర లోటు

జనగామ జిల్లాలో వర్షాపాల పరిస్థితులు కన్నీరు పెట్టిస్తున్నాయి. ఏడు మండలాల్లో లోటు వర్షాపాతం ఉండగా 5 మండలాల్లో అతి లోటు ఉంది. అతి లోటు ఉన్న మండలాల్లో ఏ పంటలు పండే పరిస్థితి లేదని అధికారులు తేల్చి చెప్పారు. లోటు వర్షాపాతం ఉన్న మండలాలు తరిగొప్పుల, జఫర్‌గడ్, స్టేషన్‌ఘనపూర్, నర్మెట, జనగామ, దేవరుప్పుల, కొడకండ్ల కాగా అతి లోటు ఉన్న మండలాలు చిల్పూరు, రఘునాథపల్లి, బచ్చన్నపేట, లింగాలఘనపూర్, పాలకుర్తి మండలాలు. మండలాల వారిగా వర్షాపాతం వివరాలు పరిశీలిస్తే.. తరిగొప్పులలో సాధారణం 281.6 మిల్లీ మీటర్లుగా కాగా నార్మల్‌గా నమోదైన వర్షాపాతం 140.4 మిల్లీ మీటర్లు. 50 మిల్లీ లోటు. ఇఇలా చిల్పూర్‌లో 61 శాతం, జఫర్గడ్‌లో 32 శాతం, స్టేషన్‌ఘనపూర్‌లో 40 శాతం, రాఘునాథపల్లిలో 72 శాతం, నర్మెటలో 47 శాతం, బచ్చన్నపేటలో 60 శాతం, జనగామలో 45 శాతం, లింగాలగనపూర్‌లో 72 శాతం, దేవరుప్పులలో 26 శాతం, పాలకుర్తిలో 65 శాతం, కొడకండ్లలో 43 శాతం లోటు ఉంది. ఇలా ఆవేజ్‌కు 67 శాతం లోటు వర్షాపాతం ఉంది.



### జిల్లాలో 10 శాతం నాట్లే

జిల్లాలో ఇప్పటికీ 50 శాతం నాట్లు పూర్తి కావాలి. కానీ 10 శాతం నాట్లు మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలో సుమారుగా లక్షా 8వేల ఎకరాలకు పైగా ఖరీఫ్‌లో వరి సాగు చేస్తారు. ఈ ఏడాది జిల్లాలో ఇప్పటికీ 20 నుండి 25వేల ఎకరాల్లో కూడా నాట్లు పూర్తి కానీ పరిస్థితి. నార్లు పోసిన రైతులు వర్షం కోసం ఎదురు చూస్తుండగా చెరువులు, రిజర్వాయర్ల కింద మాత్రమే కొందరు నాట్లు వేశారు. ఇక భూ గర్భ జలాలు సైతం వేసవి కాలాన్ని తలపించే విధంగా తగ్గిపోయాయి. వరిసాగు సైతం తగ్గుతున్న నేపధ్యంలో ఈ ప్రాంత రైతులు గతంలో మాదిరిగా పట్టణాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

### ప్రత్యామ్నాయ సాగుకు రైతు మేళా

### కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఉందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ప్రత్నామ్యాయ సాగును ప్రోత్సహించేందుకు జిల్లాలో ఈ నెల 27 నుండి జులై 29 వరకు ప్రత్యామ్నాయ సాగు విత్తన మేళా నిర్వయిస్తున్నట్లు తెలిపారు. మండలాల వారిగా ఈ విత్తన మేళా ఉంటుందని, రైతులు వరి సాగుకు బదులు కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, కొర్రలు, రాగులు వంటి పంటల్ని ఉత్పత్తి చేయాలని, వివిధ సంస్థల సహాకారంతో ఆయా విత్తనాలు సరఫరా చేయనున్నట్లు వివరించారు. రైతులకు పంటల ఎంపిక, విత్తనాల మోతాదు, సాగు యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారులు సాంకేతిక సలహాలు ఇస్తారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### దేవాదులతో రిజర్వాయర్లు నింపాలి
### ఆది సాయన్న రైతు సంఘం

జనగామను మరోసారి కరువు కభళించనుందని రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న ఆవేధన వెలిబుచ్చారు. దేవాదుల ద్వారా ద్వారా జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు నింపాలని, దీని ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు ఉపశమనం కలిగే అవకాశం ఉందన్నారు. జనగామ ఎత్తైన ప్రాంతమని, ఈ ప్రాంతానికి సాగునీరు అందించే లక్ష్యంతోనే దేవాదుల ఏర్పాటు జరిగిందన్నారు. జిల్లాలో 12కు పైగా రిజర్వాయర్లు ఉన్నాయని, వాటిని పూర్తిగా నింపడం వలన రైతులకు మేలు జరగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, అధికారులు ప్రత్యామ్నాయంగా రిజర్వాయర్లు నింపడంపై దృష్టి పెట్టాలని కోరారు.

## హెచ్‌ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు కృషి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**ప్రజాపక్షం/హనుమకొండ:** మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమ లక్ష్యానికి అనుగుణంగా డిసెంబర్ 1, 2027 నాటికి హెచ్ఐవీ ఎయిడ్స్ పూర్తి నియంత్రణకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశంలో హెచ్ఐవీ నివారణ, ఎయిడ్స్ నియంత్రణ చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు కౌన్సిలర్లతో , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు, నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే వివరాలను అధికారులు, కౌన్సిలర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హై రిస్క్ గ్రూపు ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ బారీనపడిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి కొరకు ప్రభుత్వం ఏఆర్టీ మందులను ఉచితంగా అందిస్తుందని, ప్రతి హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే అందరిలాగే ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జిల్లాలో హెచ్ఐవి ఉన్న ప్రతి వ్యక్తికి ఏఆర్టి సేవలు అందాలని, మందులు వాడుతున్న వారికి వైరల్ శాతాన్ని పూర్తిగా తగ్గించేటట్టుగా అందరూ కృషి చేయాలని సూచించారు. ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేయడం ద్వారా, సరైన మందుల వాడకంతో పుట్టబోయే పిల్లలకు రాకుండా చేయవచ్చన్నారు. మొబైల్ టెస్టింగ్ వ్యాన్ సేవలను హైరిస్కు దూర ప్రాంతాలలో ఉపయోగించుకోవాలన్నారు. ఐసిటిసి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హైరిస్క్ వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ మరియు టెస్టులను ఎక్కువగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయని ప్రతి గర్భిణీ స్త్రీ 12 వారాల లోపు పరీక్ష నిర్వహించేలా చూడాలని ఒకవేళ పాజిటివ్ వచ్చినట్లయితే తల్లి నుండి బిడ్డకు సోకకుండా కాపాడవచ్చు అన్నారు. ప్రత్యేకంగా హైరిస్క్ గా గుర్తించిన ప్రాంతాల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ సూర్య ప్రకాష్ ,డాక్టర్ హంపి, డాక్టర్ అనిరుద్,జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, డాప్కో రామకృష్ణ, కమలాకర్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిటిసి కౌన్సిలర్లు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## నేటి నుండి 29 వరకు రైతు వేదికల్లో విత్తన మేళా

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. తక్కువ నీరు ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. మేళాలో అందుబా టులో ఉండే నాణ్యమైన విత్తనాలుకంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### విత్తన మేళాలు నిర్వహించే రైతు వేదికలు

భూపాలపల్లి పెద్దాపూర్, ఘన్‌పూర్ ఘన్‌పూర్, రేగొండ రేగొండ, కొత్తపల్లి గోరి సుల్తాన్‌పూర్, చిట్యాల చిట్యాల, మొగుళ్ళపల్లి మొగుళ్ళపల్లి, టేగుళ్ళపల్లి , మ్లల్హార్‌రావు తాడిచర్ల, కాటారం కాటారం, మహదేవ్‌పూర్ బొమ్మాపూర్, మహముత్తారం బోర్లగూడెం, పలిమెల గ్రామ పంచాయతీ కార్యాలయం వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించదానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులందరూ సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడిగా బొప్ప శివ శంకర్

ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ పద్మశాలి పరపతి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటి అధ్యక్షులుగా బొప్ప శివ శంకర్, ఉపాధ్యక్షులుగా మెండు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు ఎన్నిక పట్ల పలువురు పద్మశాలి కులస్తులు, పరపతి సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

# గడ్డికట్టలు కాల్చినట్టు నిరూపిస్తే ఏశిక్షకైనా సిద్ధమే

ప్రజాపక్షం /వేలేరు : గడ్డికట్టలు కాల్చినట్టు నిరూపిస్తే ఏశిక్షకైనా సిద్ధంగా ఉన్నానని బంక శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గ్రామశివారులోని సూత్రపు దుర్గరాజుకు సంబందించిన వారసత్వ భూమి గత నలుభై సంవత్సరాలుగా కబ్జాలో ఉండమే కాకుండా పట్టాలో కూడా ఉన్నామని ఇటీవలే మాకు ఉండబడిన భూమిలో నుండి రెండు ఎకరాల భూమిని దుర్గరాజు చిన్నకుమార్తె వివాహం కోసం అమ్ముకోవడం జరిగినప్పటినుండి గ్రామానికి చెందిన సూత్రపు తిరుపతి.సూత్రపు సంపత్‌లు గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులతో మాభూమి చుట్టూ కనీలు కక్షపూరితంగా ధ్వంసం చేశారన్నారు.వారివద్ద భూమికి సంబందించిన ఎలాంటి ఆధారాలు లేకుండా కనీలు కూల్చడమే కాకుండా గడ్డి కట్టలు కాల్చామని ఆరోపణలు చేస్తూ పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు,గడ్డికట్టలు కాల్చినట్టుగా పోలీసులు నిర్ధారణ చేస్తే ఎలాంటి శిక్షవిధించినా సిద్ధంగా ఉన్నానని అన్నారు .ఈకార్యక్రమంలో బంక శ్రీనివాస్,సూత్రపు దుర్గరాజు,సూత్రపు శ్రీలత,సూత్రపు రాజయ్య తదితరులు ఉన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన టూరిజం ఇన్ ఫ్లుయెన్సర్లు

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం దేశంలోని వివిధ ప్రాంతాల టూరిజం ఇన్ ఫ్లుయెన్సర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ వారికి స్వామి వారి శేషవస్త్రాలను బహుకరించారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. ములుగు జిల్లాలోని టూరిజం ప్రదేశాలైన రామప్ప, మేడారం, లక్నవరం, బోగత, మల్లూరు ప్రదేశాల గురించి యూట్యూబ్ ద్వారా ప్రమోట్ చేయనున్నారు.వారి వెంట తహశీల్దార్ గిరి బాబు, ఈవో భాస్కర్, ఆర్ఐ రమేష్, కలెక్టర్ సీసీ నాగరాజు, హరిత మేనేజర్ రంజిత్, టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, బద్రు, దశరథ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం, రెవెన్యూ శాఖల సిబ్బంది, తదితరులు ఉన్నారు

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయానికి తొలి మెట్టు

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమ విజయానికి నిదర్శనమని, కేంద్ర ప్రభుత్వానికి యువత ఇచ్చిన గట్టి హెచ్చరికగా నిలిచిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎంపీ ఈ మేరకు స్పందించారు.విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం 26 రోజులపాటు నిరంతరాయంగా సాగిన ఉద్యమం ఫలితంగానే ఈ పరిణామం చోటుచేసుకుందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై సంఘటితంగా పోరాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు బలాన్నిస్తుందని అన్నారు.ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, విద్యార్థి సంఘాలకు ఎంపి అభినందనలు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రజల అసలు సమస్యలను పక్కనపెట్టి మత రాజకీయాలతో ముందుకు సాగాలనే ప్రయత్నాలను యువత తిరస్కరిస్తోందని విమర్శించారు. ఈ ఉద్యమం ద్వారా విద్యార్థులు తమ శక్తి ఏమిటో దేశానికి చూపించారని అన్నారు.ఇకపై కూడా ప్రజల సమస్యలను విస్మరిస్తూ అదే విధానాలతో పాలన కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే దేశ ప్రజలతో పాటు విద్యార్థులు, యువత కూడా సంఘటితంగా తగిన సమాధానం చెబుతారని కడియం కావ్య హెచ్చరించారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల

ప్రజాపక్షం/రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియాంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పెండ్యాల గణేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెవైఎం యువ మోర్చా మండలాధ్యక్షుడు మంచాల సుమన్ యాదవ్ అధ్యక్షతన ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 15వేల కోట్ల రూపాయల ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు ఎంతో కీలకమైనవని అన్నారు. ప్రస్తుతం ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద సుమారు రూ.15వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండడం వలన రాష్ట్రంలోని సుమారు 40లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రయివేట్ కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయాంబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్ర జరుగుతోందని అన్నారు. ఫీజు రియాంబర్స్‌మెంట్ విద్యార్థుల భిక్ష కాదని రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. పెండింగ్ ఫీజు రియాంబర్స్‌మెంట్ కారణంగా కొన్ని చోట్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని విద్యార్థులు వాపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు, కళాశాలల ఆందోళనకు ముగింపు పలకాలని అన్నారు. లేనియెడల రాబోయే రోజులలో పెద్దయెత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు, బిజెవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్ యాదవ్, బిజెవైఎం నాయకులు వెంకటేష్, చందు సిద్దు, శివనేత్ర సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# మరణవార్తలతో కలకలం

ప్రజాపక్షం/నెక్కొండ: నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆదివారం ఉదయం సోషల్ మీడియాలో చెలరేగిన పుకార్లు బిఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. గుండెపోటుతో అస్వస్థతకు గురైన ఆయన మృతి చెందినట్లు సోషల్ మీడియాలో శ్రద్ధాంజలి పోస్టులు వైరల్ కావడంతో అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. అయితే కుటుంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయనకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించడంతో పరిస్థితిపై స్పష్టత వచ్చింది. దీనితో సోషల్ మీడియాలో ప్రచారమైన మరణవార్తలు అసత్యమని తేలడంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల వేదికగా సందేశాలు పోస్టు చేస్తున్నారు. మరోవైపు నిర్ధారణ లేకుండా ఆరోగ్యానికి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం గందరగోళానికి దారితీస్తుందని, ఇలాంటి ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

# అవయవ దానం మానవత్వానికి ప్రతీక

జిల్లా చైర్మన్ చంద్రమౌళి



ప్రజాపక్షం/మహదేవపూర్;అవయవ దానం మానవత్వానికి ప్రతీక అని ఐ ఆర్గాన్,బాడీ డొనేషన్ అవేర్‌నెస్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ చంద్రమౌళి అన్నారు.ఆదివారం కాటారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బందెల భూమన్న అధ్యేతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆత్మకూరి కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు కాదారి విక్రమ్,ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్,అడ్వైజర్ కొండగొర్ల రాంనారాయణ,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పున్నం రమేష్,గోదారి మల్లేష్,మంత్రి మధు,ట్రెజరర్ ఆత్మకూరి బాలరాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గద్దం కొమురయ్య,లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మెన్ చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుతం అవయవాల కొరత కారణంగా వేలాది మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.ప్రతి కుటుంబం అవయవ దానం శరీర దానం,ప్రాముఖ్యతను తెలుసుకుని ఈ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అవయవ దానం మానవత్వానికి ప్రతీక అని మరణాంతరం కూడా పలువురికి జీవం ప్రసాదించే గొప్ప అవకాశం ఇదేనని అన్నారు.యువత,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం మండల అధ్యక్షుడు కుమార్ యాదవ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అవయవ దానం,శరీర దానం పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు.మనిషి మరాణాంతరం కిడ్నీ,కాలేయం,గుండె,కంటి కార్నియా వంటి అవయవాలను దానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేయవచ్చని అన్నారు.అలాగే శరీర దానం ద్వారా వైద్య విద్యార్థుల విద్యాభ్యాసం,వైద్య పరిశోధనలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా.,కిరణ్,డిసిసి అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి సన్మానించారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆరోగ్యం క్షేమం కోసం పూజలు

ప్రజాపక్షం / నల్లబెల్లి : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుకు గురి కావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ దేవతలకు పూజలు ,కొబ్బరి కాయలు కొట్టి ఆరోగ్యంతో తిరిగి ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేయ్యాలని వేడుకున్నారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్కల చంద్రమౌళి ,గ్రామ పార్టీ అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయంలో వంద కొబ్బరి కాయలు కొట్టారు . మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం గుండెపోటుకు గురై హన్మకొండ రోహిణి ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే ఆయన ఆరోగ్యం బాగుపడి తొందరగా కొలుకోవాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ గ్రామాన పూజలు చేస్తున్న దేవుళ్లను వేడుకుంటున్నారు .

# భద్రకాళి అమ్మవారికి బలాకా, విజయామాత అలంకారం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు ఆదివారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బలాకా, విజయామాత రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం తిథి మండల దేవతా యజ్ఞంలో కాళీ క్రమానుసారం ఇచ్ఛాశక్తిని బలాకా రూపంలో, షోడశీ క్రమానుసారం జ్ఞానశక్తిని విజయామాతగా అలంకరించి అర్చనలు నిర్వహించినట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. దశమహావిద్యల్లో ద్వాదశి అధిదేవతగా బలాకా అమ్మవారిని, విజయప్రదాయినిగా విజయామాతను భక్తులు ఆరాధిస్తారని ఆయన వివరించారు. శత్రునాశనం, విజయప్రాప్తి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# బమ్మెరలో కాకతీయుల నాటి గుండా బ్రహ్మయ్య శూలాల శిల్పం వెలుగులోకి

ప్రజాపక్షం/పాలకుర్తి: బమ్మెర పోతన స్మారక మందిరం ప్రాంగణంలో కాకతీయుల కాలానికి చెందిన అరుదైన గుండా బ్రహ్మయ్య శూలాల శిల్పం వెలుగు చూసింది. డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని మట్టి ఫౌండేషన్ బృందం ఈ శిల్పాన్ని గుర్తించి మట్టిలో నుంచి వెలికి తీసి సందర్శనార్థం నిలబెట్టింది. ఇదే తరహాలో మరో గుండా బ్రహ్మయ్య శిల్పాన్ని పాలకుర్తి సోమన స్మారక మందిరం ధ్వజస్తంభం సమీపంలోనూ గుర్తించినట్లు పరిశోధకులు తెలిపారు. గుండయ్య బ్రహ్మయ్యల త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈ శిల్పాలు కాకతీయ చరిత్రకు విలువైన ఆధారాలని పేర్కొన్నారు. తెలంగాణలోని శివాలయాలు, గ్రామాలలో ఉన్న ఇలాంటి ప్రాచీన శిల్పాలను గుర్తించి పరిరక్షించాలని ఆలయ నిర్వాహకులు, అర్చకులకు రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఏసిరెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: ఈ నెల 28న జనగామలో జరిగే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండ కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సిపిఎం నాయకులు సోమనత్యం,మానంపల్లినాగయ్య,మదార్,సంపత్,ఇంద్రారెడ్డి, పాల్గొన్నా రు.

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/మరిపెడ:వ్యవసాయ శాఖ అధ్వర్యంలో మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో ఈ నెల 27 నండి 29 వరకు నిర్వాహించే విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ మరిపెడ ఏఒ వీరాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం,వర్షభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో తక్కువ నీటితో సాగు చేయడానికి అనుకూలమైన ఆరుతడి పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయనీ,పె సర, కంది,మినుము,వేరుశెనగా విత్తనాలు లభిస్తాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,విత్తన ఎంపిక,సాగు యాజామన్యం,అనుసరించాల్సిన శాస్త్రీయపద్ధతులు,సూచనలు వ్యవసాయ అధికారుల నుండి పోందాలని కోరారు.

# అడప మహేష్ మృతి కేసులో నిందితుల అరెస్టు

వరంగల్ పోలీస్ కమిషనర్
ఎన్. శ్వేత, ఐపిఎస్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఈ నెలలో పెట్రోల్ పోసి నిప్పంటించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన అడప మహేష్ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ తెలిపారు.ఆదివారంవరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎన్.శ్వేత ఐపిఎస్ కేసు వివరాలు తెలయపరుస్తూ ఫిర్యాది మహేష్ భార్య అడుపు నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు తన భర్త మృతుడు అడపు మహేష్ హత్యలో కారకులైన గతంలో ఒక హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడి బెయిల్‌పై తిరిగి వచ్చిన ప్రధాన నిందితుడు పత్రి కుమార స్వామి,అలియాస్ కుమార్ తో మిగిలిన వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కుమార్ తనపై తప్పుడు ప్రచారం చేసి స్థానిక ప్రజాప్రతినిధి వద్ద తన రాజకీయ ప్రాధాన్యతను దెబ్బతీస్తున్నాడనే అనుమానంతో అడుప మహేష్‌పై ప్రధాన నిందితుడు పత్రి కుమార్ పాత కక్షలను మనసులో పెట్టుకోని ఏవిధంగానైనా మృతుడుని చంపాలనే ఉద్యేశంతో మిగితా నిందితులలైన గంధం నరేష్,జన్ను మధు, పిట్ల శ్రీనివాస్,సురేష్( ప్రస్తుతం పరారీలో వున్నాడు ),లాసాని రాం సాయి, పోతారం శివకుమార్ తో కలసి మృతుడు అడుప మహేష్‌ను హత్య చేసేందుకు సిద్ధపడి ఈ నెల 18వ తేదిన రాత్రి తొమ్మిది నుండి పది గంటల సమయంలో నిందితులు పరిమళ కాలనీ రోడ్డు నంబర్ 2 వద్ద మృతుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని తెలిపారు. ఈ సంఘటలో మృతుడు తీవ్రంగా గాయంపడటంతో స్థానిక హస్పటల్‌లో చికిత్స పోందుతూ ఈ నెల 19వ తేది రాత్రి 7గంటలకు మరణించాడని,ఈ సంఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసుగా నమోదు చేసిన కేసు దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్ దర్యాప్తు చేపట్టారని,నిందితులను త్వరగా పట్టుకొనేందుకుగాను ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి ఈ హత్యకు పాల్పడిన ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జూడిషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో దర్యాప్తుగా వేగంగా పూర్తి చేసి గౌరవ న్యాయస్థానం ద్వారా నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచనిన మామూనూరు



ఏసిపి వెంకట్, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి,దేవేందర్,శ్రీధర్‌తో పాటు గీసుగొండ పోలీస్ స్టేషన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నర్సంపేట పట్టణం సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ శతాబ్ది వసంతాల సంబరాల సందర్భంగా సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.భార్గవ్, సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గౌంగళ్ళ అశోక్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) లు ప్రారంభించారు. డాక్టర్ టి.భార్గవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గౌంగళ్ళ అశోక్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , గౌంగళ్ళ రాణి, రక్తదాతలు తోట రవి, చేపూరి ప్రశాంత్, జ్యోతుల నగేష్ , సురేష్, రాకేష్, రాము, రాజు, అజయ్, శ్రీకాంత్, సతీష్, కార్తీక్, రామ్ చరణ్, శివమణి, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ నాంపల్లి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ హిమబిందు, స్వామి, రక్తదాతలు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా అర్జున్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా నూతన అధ్యక్షునిగా సిరికొండ అర్జున్, జిల్లా కార్యదర్శిగా యాకన్న రాథోడ్ లను రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి నియమించినట్లు తెలిపారు. ఈ నియామకం జిల్లాలోని విద్యార్థి ఉద్యమాలకు మరింత బలం చేకూరుస్తుందని రాష్ట్ర నాయకత్వం పేర్కొంది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న జిల్లా అధ్యక్షులు అర్జున్, కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రవి, రాష్ట్ర కమిటి సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతలను పదవులుగా కాకుండా ఉద్యమ బాధ్యతలుగా స్వీకరిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి కళాశాల, ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులను సంఘటితం చేసి విద్యా హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## నిలకడగా పెద్ది ఆరోగ్యం

కార్యకర్తలు ఆందోళన
చెందవలసిన అవసరం లేదు

**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందని కార్యకర్తలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం ఉదయం గుండె పోటుకు గురైన సుదర్శన్ రెడ్డిని హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్సను అందించి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు తరలించి చికిత్స అందిస్తున్నట్టు సుదర్శన్ రెడ్డికి ఎలాంటి ప్రాణానికి ప్రమాదం లేదని పార్టీ శ్రేణులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం లోని మసీదులు, చర్చిలలో, దేవాలయాల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎక్మో చికిత్స....**
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో ఎక్మో విధానంతో చికిత్స కొనసాగుతున్నట్లు, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని ప్రత్యేక వైద్యుల బృందం నిరంతరము పర్యవేక్షిస్తూ అవసరమైన చిక్సితను పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం ఉదయం పెద్ద సుదర్శన్ రెడ్డిని హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వైద్య సదుపాయాలు ఉన్న సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు ఎక్మో సపోర్ట్‌తో గుండె, ఊపిరితిత్తుల పనితీరు తాత్కాలింగా సాయం అవుతుందని, ఈ విధానం శరీరంలో వెలుపల రక్తాన్ని ఆక్సిజన్ అందించి కార్బన్ డయాక్సైడ్ తొలగించడం ద్వారా గుండె ఒత్తిడిని తగ్గించడానికి సహకరింస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## కాంగ్రెస్‌లో ఐక్యతారాగం



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ కాంగ్రెస్‌లో వర్గపోరు నడుస్తుండగా శనివారం రాత్రి జరిగిన క్యాండిల్ ర్యాలీతో ఐక్యతారాగం మొదలైంది. జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జనగామ చేరుకొని నెహ్రూ పార్కు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వయించగా మొదటగా కొందరు కస్సుబుస్సు మనుకున్నా చివరకు మాత్రం ఐక్యంగానే ర్యాలీ నిర్వయించారు. గత కొద్ది రోజుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి వర్గీయుల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమంటుంది. పార్టీకి మోసం చేసిన వారిని దగ్గర పెట్టుకున్నారని కొమ్మూరి వర్గీయులు గుర్రగా ఉండగా, తమకు గౌరవం ఇవ్వడం లేదని జిల్లా అధ్యక్షురాలు ధన్వంతితో పాటు మరికొందరు ఉన్నారు. తనకంటు ఓ ప్రత్యేకత ఉండాలనే ఉద్దేశ్యంతో ధన్వంతి పలు కార్యక్రమాలు నిర్వయిస్తున్నారు. ఇటీవల జరిగే నిరసనలు, ధర్నాలు, భర్త్‌డేలు సైతం జిల్లా పార్టీ కార్యాలయంలో ధన్వంతి వర్గీయులు కొమ్మూరి నివాసంలో ఆయన వర్గీయులు కార్యక్రమాలు చేశారు. ఇటీవల జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ నటరాజన్, భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి భర్త్‌డే వేడుకలు సైతం వేరువేరుగా చేశారు. శనివారం మాత్రం జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు నిర్వయించాలని టిపిసిసి పిలుపునిచ్చిన నేపద్యంలో స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి, జనగామకు చెందిన నాయకులు, కార్యకర్తలు జనగామకే చేరుకున్నారు. పైగా కడియం శ్రీహరి ఈ కార్యక్రమాన్ని లీడ్ చేయడంతో అందరు స్థబ్దంగా ఉన్న పరిస్థితి. కాంగ్రెస్ శ్రేణులు అంతా ఒక్కటిగానే ఉండాలని ఆయన చెప్పకనే చెప్పారు. దీనితో కొంత మేరకైనా కాంగ్రెస్‌లో ఐక్యతారాగం పడిందన్న చర్చ జరుగుతుంది.

## వార్డు మెంబర్ల మండల కమిటీ ఎన్నిక

వార్డు మెంబర్లకు నెలసరి వేతనం ఇవ్వాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం జిల్లా ఇంచార్జీ బోయిని శ్రీజ రజీనికాంత్ ,భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రేణుకుంట్ల రమణకుమార్,కో కన్వీనర్ మారపెల్లి కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో మండల వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడ్డ వార్డు మెంబర్లకు గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని శిలా పథకాలపై వార్డు మెంబర్ల పేర్లు నమోదు చేయాలని,వార్డు సభ్యులకు నెలసరి వేతనం 3000 రూపాలయాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం వార్డు మెంబర్లమండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



మండల అధ్యక్షుడు పెంచాలా సంజీవరావు,ప్రధానకార్యదర్శిగా జంగపెల్లి చిన్న సారయ్య,ఉ పాధ్యక్షుడుగా మేడిపెల్లి నరేష్,గంధం కిష్టయ్య,కోశాదికారిగా యండి సలీం,కార్యదర్శిగా ఏకు సమ్మయ్య ,ప్రచార కార్యదర్శిగా నల్ల సునీత రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిరెడ్డి నర్సింహ్మారెడ్డి 35వ వర్ధంతి

**ప్రజాపక్షం /జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, జనగామ మాజీ శాసనసభ్యుడు ఏసిరెడ్డి నర్సింహ్మారెడ్డి 35వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ఆయన వర్ధంతి సందర్భంగా ఈ నెల 2న నెహ్రూ పార్కు నుండి జూబ్లీ గార్డెన్ వరకు భారీ నిర్వయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రజాస్వామ్య వాధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పల్లెర్ల లలిత, కళ్యాణి, కనుకచారి పాల్గొన్నారు.

## జనగామలో ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ జనరల్ బాడీ సమావేశం

**ప్రజాపక్షం /జనగామ :** జనగామ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సంతోష్‌కుమార్ హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి ప్రతి మాస్టర్, సభ్యుడు సమిష్టిగా కృషి చేయాలన్నారు. యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సీనియర్ మాస్టర్స్ అడ్వైజరీ కమిటి సభ్యులు పెచ్చెట్టి త్రివిక్రమ్‌రావ్, వైస్ ప్రెసిడెంట్ బానోతు బాలుకుమార్, చెరుపల్లిఅశోక్,అసోసియేషన్‌సభ్యులుఅశ్విణి,ఎండిపాషా పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని వరద పాశం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొనగా రైతులు నాటిన పత్తి విత్తనాలు, మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తకపోవడంతోపాటు భూమిలోనే ఉడికిపోతున్నాయి. దీంతో మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామస్థులు సమృద్ధిగా వర్షాలు పడాలని కోరుతూ ఆదివారం సర్పంచ్ కావటి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ చివరన బండపైన వరద పాశం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు, శ్రీశైలం, రమేష్, సంపత్, రమేష్, రాజు, రమేష్, రాజు, అరవింద్, బిక్షపతి, సాంబరాజు, శ్రీధర్, అరవింద్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘాల అధ్యక్షులకు సన్మానం

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన పద్మవాలి పరపతి సంఘం 16వ వార్షిక సమావేశంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికైన కమలాపూర్, మర్రిపల్లి గూడెం, గోపాల్‌పూర్ చేనేత సంఘాల అధ్యక్షులు, కార్యవర్గాన్ని, దేశరాజుపల్లి సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి, గూనిపర్తి సర్పంచ్ బుర్ర రాధిక, కమలాపూర్ 7వ వార్డు సభ్యురాలు తుమ్మ స్వాతిని పరపతి సంఘం నాయకులు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా చేనేత కండువాలతో సన్మానించారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యం రాజగోపాల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, తదితరులు హాజరయ్యారు.

## ఎస్ఐఆర్ ఓట్ల నమోదు పరిశీలన

### మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

ప్రజాపక్షం/పాపన్నపేట: ఎస్ఐఆర్ ఫారం నింపిన తర్వాత బిఎల్ఓ ల ద్వారా కచ్చితంగా ఆన్లైన్ నమోదు చేసుకోవాలని కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా సర్ ప్రోగ్రాం సమన్వయకర్త, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అంబ్రియా తండా, సోమ్లా తండా లలో ఆయన పర్యటించి ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో జరిగిన ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ నాయకులు ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి కచ్చితంగా నమోదు చేయించాలన్నారు. మాజీ ఎంపీటీసీ ఫుల్ సింగ్ తదితరులు ఉన్నారు.

## ఆషాఢ మాసం... అధిక భక్తజనం

### భక్తులతో కిక్కిరిసిన ఏడుపాయల

ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని క్షేత్రంలో ఆషాఢ మాసం రెండవ ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆషాఢ మాసం పురస్కరించుకొని ఏడుపాయల వన మన దుర్గ మాతను వేలాది రంగురంగుల గాజులతో అత్యంత రమణీయంగా అలంకరించారు. అంతేకాకుండా ఆదివారం సెలవు దినం కావడంతో వేలాది మంది భక్తు లతో జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా పాయల్లో స్నానాలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఒడిబియ్యం పోసి, బోనాలు తీసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వైభవంగా బోనాల పండుగ

ప్రజాపక్షం/రేగోడు: ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం బోనాలు ఘనంగా జరిగాయ ముదిరాజ్ సంఘం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ దేవి పెద్దమ్మ తల్లి తుల్జా భవాని పోలేరమ్మ దేవి లకు వైభవంగా బోనాలు సమర్పించారు డప్పుల తో పోతురాజు విన్యాసాలతో మహిళలు బోనాలు ఆలయాల్లో సమర్పించారు బోనాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పోడు భూముల్లో కందకాలు తవ్వడం నిలిపివేయాలి

ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండాయి, దొడ్లకొత్తూరు గ్రామాల్లో పోడు భూముల్లో అటవీ శాఖ అధికారులు కందకాలు తవ్వడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి మండలాధ్యక్షుడు చిలువేరు అన్నయ్య ఆరోపించారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు చెందిన రైతులు ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. వారి సాగు భూముల్లో కందకాలు తవ్వడం వలన రైతుల జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.డిమాండ్లను పట్టించుకోకపోతేఆందోళన చేపడతామని చిలువేరు అన్నమయ్య హెచ్చరించారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### చిన్న చింతకుంట సర్పంచ్ సరిత మహేష్ గౌడ్



ప్రజాపక్షం/నర్సాపూర్: ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని చిన్న చింతకుంట గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామంలో సిరి మెటర్నిటీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం సిరి మెటర్నిటీ నర్సింగ్ హోమ్, వైద్యులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరిత మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి తమ గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినందుకు సిరి మెటర్నిటీ డాక్టర్ మహేష్ గౌడ్ తో పాటు వారి సిబ్బందికి గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు సభ్యులు సత్యం, కృష్ణ, నాగరాజు గౌడ్, నర్సింహారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ధర్నాను విజయవంతం చేద్దాం

### టీపీయూఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్

ప్రజాపక్షం/నిజాంపేట్ : తెలంగాణ రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆగస్టు 1 తేదీన ఇందిరాపార్క్ వద్ద పెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నా ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు మండల స్థాయిలో నిరసనలు, జిల్లా కేంద్రాలలో ధర్నాలు రాష్ట్ర వ్యాప్తంగా చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల పరిష్కారాలు దొరకనందున ఆగస్టు 1 తేదీన ఇందిరాపార్క్ వద్ద ధర్నాను చేయనున్నామని తెలిపారు. ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి, 6 డిఏలు, 2003 డిఎస్సి వాళ్ళకు, అలాగే మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు, అపరిమిత వ్యయంతో కూడిన హెల్త్ కార్డులు, మూడు వందల పదిహేడు జీవో బాధితులకు సొంత ప్రాంతాలకు బదిలీలు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సున్నా పది పద్దు కింద జీతాలు, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు, బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్లుల విడుదల, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల గ్రాడ్యుటీ చెల్లింపులు. జీఓ నెంబర్ ఇరవై ఐదు ద్వారా సర్దుబాటు చేసే ఉపాధ్యాయుల వల్ల ప్రాథమిక పాఠశాలలకు ఇబ్బందులు, జీఓ 190 అమలు మొదలైన విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 1 తేదీన ఇందిరాపార్కు వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాకు చేయవలసిందిగా ఆయన కోరారు.

## టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు



ప్రజాపక్షం/టేక్మాల్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతనంగా నియమితులైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మండలం కాదులూరు గ్రామానికి చెందిన మాసనగారి నాగరాజు మాదిగకు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రం స్వీకరించిన అనంతరం నాగరాజు మాదిగ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సన్మానం

ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త సమీకృత కూరగాయల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి వివిధ దశలుగా ఆందోళనలను నిర్వహించి ప్రజాక్షేత్రంలోనూ, మున్సిపల్ సమావేశంలో, కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనలు నిర్వహించి ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో వినియోగంలోకి తెచ్చిన స్థానిక 33వ వార్డు కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి .అజయ్ సారధి రెడ్డికి ఆదివారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు అందించి, శాలువాకప్పి, మిఠాయిల తినిపించి తన చిత్రపటాన్ని అందించారు. కూరగాయల వ్యాపారస్తుల సంఘం నాయకులు ఈనగాని కుమార్, చీకటి తిరుమలేష్, వెంకట్రావు మాట్లాడుతూ అజయ్ సారధి రెడ్డి లాంటి ప్రజానేత మాకు కౌన్సిలర్ గా ఉండడం అదృష్టం అంటూ వ్యాపారస్తులు సంతోష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ 33వ వార్డులో గల మార్కెట్ అలాగే గాంధీ పార్క్ అభివృద్ధికి, అంబేద్కర్ భవన్ అభివృద్ధికి కృషి చేస్తానని ముఖ్యంగా ఓసి క్లబ్ ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగపడే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎల్లవేళలా 33వ వార్డు మరియు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యమిస్తానని వారికి బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మారె్కట్ వ్యాపారుల సంఘం నాయకులు రాంబాబు, రాము, శ్రీను, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, నీలం వెంకటేశ్వర్లు, పడిదెల కవిత, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/పెద్దశంకరంపేట్ : తెలంగాణ ప్రభుత్వము, జిల్లా వ్యవసాయ అధికారి, కలెక్టర్ ఆదేశానుసారము మునుముందు సూపర్ ఎల్‌నినో తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా విత్తన మేల మరియు ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన సదస్సు జులై 27 తేదీ సోమవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో, జులై 28 తేదీ మంగళవారం శివాయిపల్లి రైతు వేదికలో, జులై 29 బుధవారం రామోజీపల్లి రైతు వేదికలో (సోమవారం నుండి బుధవారం వరకు) ఉదయం 10:30 నుండి మూడు రోజులు రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ రైతులు మరియు గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, ప్రతినిధులు ఇతర అధికారులందరూ కూడా హాజరు కావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రంలో ఆదివారం కొత్వాల్ పల్లిలో గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింలు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న జిల్లా సగర్ సంఘం అధ్యక్షుడు సాయిలు కుటుంబానికి 1100 వేలను ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయిలు ఉపాధ్యక్షుడు శివ కుమార్ ప్రధాన కార్యదర్శి రాజు కోశాధికారి అంజన్న మోహన్ రాములు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి : ఎస్సై పోచయ్య

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రంలో ఆదివారం గజ్వడ గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ భూములకు వెళ్లే వచ్చినపుడు బంగారం ఆభరణాలు తో వెళ్ళినప్పుడు తెలియని వక్తులతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు మాయమాటలతో పలకరించి మోసపోవద్దని అన్నారు 18 సంవత్సరాలు నిండి ఉన్న చిన్నారులకు విహాహాలు చేయకుడదని వాహనాదారులు ధృవ పత్రాలు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని అన్నారు వాట్సాప్ లింకులకు స్పందించకూడదని బ్యాంకు ఉద్యోగులని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి ఓటిపి చెప్పొద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు ఉన్నారు .

## అవయవ దానం మానవత్వానికి ప్రతీక

### జిల్లా చైర్మెన్ చంద్రమౌళి

ప్రజాపక్షం/మహదేవపూర్: అవయవ దానం మానవత్వానికి ప్రతీక అని ఐ ఆర్గాన్, బాడీ డొనేషన్ అవేర్‌నెస్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ చంద్రమౌళి అన్నారు.ఆదివారం కాటారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బందెల భూమన్న అధ్యోతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆత్మకూరి కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు కాదారి విక్రమ్,ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్, అడ్వైజర్ కొండగొర్ల రాంనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పున్నం రమేష్,గోదారి మల్లేష్,మంత్రి మధు,ట్రెజరర్ ఆత్మకూరి బాలరాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గద్దం కొమురయ్య,లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మెన్ చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుతం అవయవాల కొరత కారణంగా వేలాది మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.ప్రతి కుటుంబం అవయవ దానం శరీర దానం,ప్రాముఖ్యతను తెలుసుకుని ఈ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అవయవ దానం మానవత్వానికి ప్రతీక అని మరణానంతరం కూడా పలువురికి జీవం ప్రసాదించే గొప్ప అవకాశం ఇదేనని అన్నారు.యువత,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం మండల అధ్యక్షుడు కుమార్ యాదవ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అవయవ దానం,శరీర దానం పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాల్సినకంటి కార్నియా వంటి అవయవాలను దానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేయవచ్చని అన్నారు.పంతకాని సమ్మయ్య పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి సన్మానించారు.

# బిఆర్ఎస్‌ది కుటిల నీతి

యంగ్ ఇండియా స్కూల్ విషయంలో

కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/కొండపాక : కొండపాకలోనే యంగ్ ఇండియా పాఠశాల ఉండాలని చేపట్టిన ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ కుటిల నీతి అవలంబిస్తుందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఆదివారం కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకరాములు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసరి లింగారావు, పిపిసిసి డైరెక్టర్ సురేందర్ రావు మాట్లాడుతూ, కొండపాకకు మంజూరైన యంగ్ ఇండియా పాఠశాల కొండపాక లోనే ఏర్పాటు చేయాలని గత పది రోజుల నుంచి అన్ని పార్టీలతో కలిపి సాధన సమితిగా ఏర్పడి ఆందోళన చేస్తుంటే బిఆర్ఎస్ లోని ఒక వర్గం కుటిల నీతి అవలంబిస్తూ ఆందోళనలకు నీరుగారుస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ మండల నాయకులు ఆ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాల మూలంగా ఒక వర్గానికి చెందిన నాయకులు యంగ్ ఇండియా స్కూల్ సాధన సమితిని విచ్ఛిన్నం చేసి ఇక్కడి నుండి స్కూలు తరలించాలని ఆలోచనతోనే బిఆర్ఎస్ నాయకులు శనివారం వ్యక్తిగత ప్రచారం కోసం ధర్నా చేయడం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ ఇన్చార్జి నర్సారెడ్డిని దూషించడం అదేవిధంగా మండల కాంగ్రెస్ నాయకులను దూషించడం సర్పంచులను రాజీనామా చేయాలని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ప్రయత్నం చేస్తుంది తప్ప వారికి ఇక్కడ ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధి లేదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ సమీపంలోకి తరలించుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేయడం కోసమే ఇలాంటి ఆందోళన చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల కోసం యంగ్ ఇండియా స్కూల్ కొండపాక మండలంలో ఏర్పాటు మాదిగ, మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజాల చిరంజీవి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బాకీ రాజశేఖర్, సిద్ధులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గేదె మృతి

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం దమ్మక్కపల్లి దొంతరమైన రాజు కు చెందిన పాలిచ్చే గేదె ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన రాజు తన పశువులు మేతకు వెళ్తున్న సమయంలో ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురైంది. దాంతో పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. పాడి పైనే ఆధారపడి జీవిస్తున్న రాజుకు దినసరి ఆదాయం కోల్పోయినట్లు అయింది. ప్రభుత్వం తగు సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి అండగా పిహెచ్‌కె ఫౌండేషన్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మాసం పల్లి ఎల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ,తమ పిహెచ్‌కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. సిద్దిపేట అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిమి బిక్షపతి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,పిహెచ్‌కె ఫౌండేషన్ తరఫున 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వారందరూ పాల్గొన్నారు. మనోహరాబాద్ లోని స్వామితెలియజేస్తూ, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ, పిహెచ్‌కె ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా వేసిన రోడ్డును తొలగించారు

ప్రజాపక్షం/అల్లాదుర్గం: తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డును తొలగించాలని ప్రజాపక్షంలో వచ్చిన వార్త కథనానికి స్పందించిన అధికారులు కాంట్రాక్టర్ వేసిన మట్టి రోడ్డును తొలగించారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన నీలకంటిపల్లి గ్రామ శివారులో చెరువు అలుగు దగ్గర నిర్మించిన బ్రిడ్జి పక్కన వేసిన మట్టి రోడ్డు తొలగించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇటుక బట్టీ కార్మికునికి బిఆర్ఎస్ నాయకుడి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం / హుస్నాబాద్ : బైక్ ఆక్సిడెంటు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఇటుక బట్టి కార్మికుని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు కుతాటి విజయ భాస్కర్ఆర్థిక సహాయం చేసి బాధితులనికి ఆండగా నిలిచిన సంఘటన . హుస్నాబాద్ పట్టణ కస్తూరిబాకాలని చెందిన మంద సదానందం ఆటుక బట్టి లో రోజువారి కూలి కార్మికునిగా పని చేస్తు కుటుంబాన్ని పోశించుకుంటున్నాడు. ఈ క్రమంలో పని ముగించుకుని తన బైకుపై ఇంటికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా వెంటనే ఆదే కాలనికి చెందిన కూతాటి విజయభాస్కర్ హస్పిటల్‌కు తీసుకుపోయి వైద్యచేయించి మూడు రోజుల ఆనంతరం ఇంటికి వచ్చాడు . సదానందం కు కుటుంబం ఖర్చులు వైద్య ఖర్చులు ఇబ్బదిగా మారడంతో పోషన భారంగా మారడంతో సదానందం తన కుటుంబ పరిస్థితిని ఆడిగితెలుసుకుని వెంటనే కూతాటి కూతాటి విజయభాస్కర్ వారి కుటుంబం వైద్య ఖర్చులతో పాటు 20 వేలరూపాయల వంట సామగ్రి నికొనిచ్చాడు . కూతాటి విజయ భాస్కర్ ఔదార్యం పట్ల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు , పట్టణ మరియు కాలని వాసులు అభినందించారు.

# ధూల్మిట్టలో ఉచిత వైద్య శిబిరం

శ్రీ మంజునాథ, రిచ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులసేవలు



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ధూల్మిట్ట మండల కేంద్రంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ మంజునాథ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సాయి శ్రీ, రిచ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మంతపురి రవితేజ గౌడ్, డాక్టర్ అమెరిశెట్టి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, పాలకవర్గంతో కలసి గ్రామపంచాయితీ ఆవరణలో ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంకు గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వందలాది మంది రోగులను పరిక్షించి వైద్యులసేవలు అందించడంతో పాటుగా మందులు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉచిత సేవలకు అందించేందుకు ముందుకు వచ్చిన శ్రీ మంజునాథ హాస్పిటల్, రిచ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యుల బృందాలకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా తమ గ్రామంలో నిర్వహించాలని సర్పంచ్ లీల జగన్‌మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, వార్డు సభ్యురాలు ఆలేటి లత లక్ష్మారెడ్డి, గుంటిపల్లి నగేష్,నాచగోని పూర్ణచందు పాలకవర్గంతో పాటుగా కాగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, గ్రామస్తులు నాచగోని సత్యంగౌడ్, గణేష్, రితేష్, ఆత్మీయ సమితి అధ్యక్షుడు సింగబట్టు రామరాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండల కేంద్రం లోని శుభం గార్డెన్స్ లో ఆదివారం స్వామి వివేకానంద సేవ ఆర్గనైజేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్, గోవర్ధన్ గౌడ్ పోలీస్ వెంకటరెడ్డి, సురేష్, నవీన్, అబ్దుల్ నాయీమ్, నౌషత్ లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదువుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన వారందరూ పాల్గొన్నారు. మనోహరాబాద్ లోని స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదివి ఒక్కరి ఉద్యోగంతో మొదలై ప్రస్తుతం 50 మంది వరకు వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందిన వారు గతంలో గ్రంథాలయంలో చదివిన అనుభవాలను వారు జీవితంలో పడిన కష్టాలు ప్రస్తుతం పొందుతున్నా సంతోషాలను వ్యక్తపరిచారు. గ్రంథాలయం వల్లనే మేము చదువుకొని ఈ స్థాయికి వచ్చామని ఆనందభాష్పాలతో సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో సుమారు 50 మంది విద్యార్థులు 17 శాఖలలో గ్రంథాలయం ద్వారా చదువుకొని ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే గ్రంథాలయం తరపున ఉద్యోగులకు,మండలంలోని జర్నలిస్టు మిత్రులందరిని శాలువాలతో సత్కరించి మేమంటూలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హరీష్ గౌడ్, సిరాజుద్దీన్, లావణ్య గౌడ్, ఆయా శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం దుద్దెడ శివారులో రాజీవ్ రహదారిపై మలుపు వద్ద కారు అదుపుతప్పి ఇండ్ల మధ్యలోకి దూసుకెళ్లిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట వైపు నుంచి హైదరాబాదు వెళుతున్న కారు దుద్దెడ శివారులో మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చికెన్ సెంటర్ లోకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. దాంతో చికెన్ సెంటర్ లోని కొన్ని కోళ్లు కారు కింద పడి చనిపోయాయి. కారు డ్రైవర్ కు స్వల్పంగా గాయాలయ్యాయి. కారు పూర్తిగా ధ్వంసం అయింది. టోల్ ప్లాజా కు చెందిన క్రేన్ సహాయంతో కారు ను బయటకు తీశారు.

## డాక్టర్ శిరీషకు "వైద్యరత్న" అవార్డు



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణానికి చెందిన మేఘన హస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శిరీషకు వైద్యరత్న అవార్డును శనివారం హైదరాబాద్‌లో మదర్ ఫౌండేషన్ వారు అందజేశారు. రాష్ట్రంలోని 25 మంది డాక్టర్లకు వైద్యరత్న అవార్డుతో సత్కరించగా..అందులో సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు శిరీష ఉండడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ .... తనకు అవార్డు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని,వైద్యరంగంలో పేదలకు,సామాన్యులకు అందుబాటులో నాణ్యమైన,మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. వైద్యరత్న అవార్డు రావడంపై సిద్దిపేటకు చెందిన ప్రముఖులు,శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు,బంధువులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ

వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ

ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ ఆదివారం తన సొంత ఖర్చులతో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు ఆరుబయట చెత్తను పడవేయకూడదని, తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా బుట్టల్లో వేసుకొని గ్రామపంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు అందులో వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సలీమ్, రత్నమాల పంచాయతీ సెక్రటరీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలన



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ కాంట్రాక్టర్లకు సూచించారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 13, 14 వార్డులలో నూతనంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులను త్వరితగతిన చేయడంతో పాటు నాణ్యతతో చేపట్టాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

